పది శాతం డిస్కౌంట్‌తో అద్దె బస్సులు

ఎదులాపురం, ఆగస్టు 9 : శ్రావణమాసం పెళ్లి ముహూర్తాల నేపథ్యంలో ఆర్టీసీ బస్సును అద్దెకు తీసుకునే వారికి 10 శాతం డిస్కౌంట్ ఉంటుందని ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. డిపాజిట్ లేకుండా ప్రయాణించే కాలనికి, దూరానికి మాత్రమే చార్జీ వసూలు చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 6 నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు బుక్ చేసుకునే బస్సులకు పది శాతం డిస్కౌంట్ కూడా ఉంటుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9959226002, 7382840020 సెల్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

12న పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్స్

ఎదులాపురం, ఆగస్టు 9 : ఆదిలాబాద్‌లోని సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 12వ తేదీన స్పాట్ అడ్మిషన్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజినీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, డిప్లొమా ఇన్ సివిల్ ఇంజినీరింగ్ బ్రాంచెస్ లలో మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్ నిర్వహిసున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ నెల 11 లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని, 12వ తేదీన స్పాట్ అడ్మిషన్లు ఉంటాయాని తెలిపారు.

డిగ్రీ పరీక్ష ఫీజు 12లోపు చెల్లించాలి

ఎదులాపురం, ఆగస్టు 9 : డిగ్రీ ఆరవ మిస్టర్‌లో ఒక సబ్జెక్టు పోయిన వారికి పరీక్ష రాసే అవకాశాన్ని కాకతీయ యూనివర్సిటీ కల్పించిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫీజు 12లోగా చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సిబ్బంది ముబారక్ 998528 4644 ఫోన్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

బుద్ధదేవ్ భట్టాచార్య మరణం సీపీఎంకు తీరనిలోటు

ఎదులాపురం, ఆగస్టు 9 : కమ్యూనిస్టు యోధుడు, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య అకాల మరణం సీపీఎం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బుద్ధదేవ్ భట్టాచార్య సంతాప సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బండి దత్తాత్రి, కిరణ్, మంజుల, ఆశన్న, కిష్టన్న, గంగన్న, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు నిధులు కేటాయించలేదు

ఎదులాపురం,ఆగస్టు 9 : వెనకబడిన ఆదిలాబాద్ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని యాదవ సంఘ భవనంలో పార్టీ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే కౌన్సిల్ సమావేశాలు, పార్టీ పటిష్టతపై చర్చించారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, ప్రభాకర్ రెడ్డి, నళిని రెడ్డి, అరుణ్ కుమార్, కుంటాల రాములు, దేవేందర్, భాస్కర్, కేశవ్ పాల్గొన్నారు.

ఎదులాపురం: కుమ్రం భీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బోథ్: ర్యాలీ తీస్తున్న ఆదివాసులు

ఇచ్చోడ: కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

దిలావర్‌పూర్: న్యూలోలంలో ..

దస్తురాబాద్: నినాదాలు చేస్తున్న ఆదివాసీ నాయకులు

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- జెండా ఎగురవేసిన నాయకులు
- కుమ్రం భీంకు నివాళి

పెంబి: నినాదాలు చేస్తున్న నాయకులు


ఇంద్రవెల్లి: కుమ్రం భీం చిత్రపటంతో పాటు జెండా వద్ద నివాళులర్పిస్తున్న ఆదివాసీ గిరిజనులు

ఎదులాపురం, ఆగస్టు 9 : ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్‌లోని కుమ్రం భీం భవనంలోని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో మడావి గణేశ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటనారాయణ, ఆదిలాబాద్ రూరల్ మండలం చించుఘాట్‌లో పటేల్ కుమ్ర రాజు ఆదివాసీల జెండాను ఎగురవేశారు. కలెక్టర్ చౌక్‌లోని కుమ్రం భీం విగ్రహానికి సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్, నాయకులు పులమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ, పీవోడబ్ల్యూ, ఏఐకేఎంఎస్, పీవైఎల్, పీడీఎస్‌యూ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

జైనథ్, ఆగస్టు 9: జైనథ్, ఆకోలి, రాంపూర్ గ్రామాల్లో ఆదివాసీ పర్ధాన్ సమాజ్ ఆధ్వర్యంలో జెండాలు ఎగరవేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గంగాప్రసాద్, నాయకులు సిడాం రాకేశ్, శ్రీనివాస్, దుర్వ, అభిమాన్, గణేశ్ పాల్గొన్నారు.

బేల, ఆగస్టు 9 : బేలలోని కుమ్రం భీం కాంప్లెక్స్ వద్ద రాయిసెంటర్ ఆధ్వర్యంలో కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాయిసెంటర్ మండలాధ్యక్షుడు కోరంగే సోనేరావ్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

తాంసి, ఆగస్టు 9: తాంసిలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, డీఆర్‌డీఏ క్లస్టర్ కోఆర్డినేటర్ మహేందర్, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

బోథ్, ఆగస్టు 9: బోథ్ మండలం పట్నాపూర్ గ్రామ పంచాయతీలో ఆదివాసులు ర్యాలీ తీసి జెండా ఎగురవేశారు. కుమ్రం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ నిలకాంత్‌రావ్, పూజారి గంగారాం, పంద్రం శంకర్, కైలాస్, విజయ్‌కుమార్, మోహన్, కృష్ణ, సంతోషం, జగదీశ్, దీపక్, పోల్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. పార్డి(బీ) రాయిసెంటర్ పరిధిలోని ఆదివాసులు ర్యాలీ తీశారు. సొనాలలోని కుమ్రం భీం విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అలాగే బోథ్‌లో తుడుందెబ్బ, రాయిసెంటర్, ఆదివాసీ సంఘాల నాయకులు కొమురం భీం విగ్రహం వద్ద జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచ్ సురేంద్ యాదవ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ, ఆగస్టు 9: ఇచ్చోడలో కుమ్రం భీం, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ గ్రామాల్లో జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆత్రం మహేందర్, జేఈఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ మెస్రం ఆనంద్, లక్ష్మణ్, విఠల్, సునీల్, భీముడు, శ్రీధర్, రాము పాల్గొన్నారు.

గుడిహత్నూర్, ఆగస్టు 9 : గుడిహత్నూర్‌లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న కుమ్రం భీం విగ్రహం వద్ద ఆదివాసీ జెండాను ఎగురవేశారు. అనంతరం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, మాజీ ఎంపీటీసీ జాలీం, తుడుందెబ్బ అధ్యక్షుడు భగవాన్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

నేరడిగొండ, ఆగస్టు 9 : నేరడిగొండ, వాంకిడి, సావర్‌గాం గ్రామాల్లో ఆదివాసీ నాయకులు, గిరిజన లంబాడాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ కుమ్రం భీం విగ్రహానికి, చిత్రపటానికి పూలమల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాజు, కోటేశ్వర్, ఆదివాసీ నాయకులు, ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, ఆగస్టు 9: జాతర్ల, దేగామ, బజార్‌హత్నూర్, సర్పంచ్‌గూడ గ్రామాల్లో ఆదివాసీలు కుమ్రం భీం చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మేకల వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజారాం, లక్ష్మణ్, ఈశ్వర్, గ్రామపటేల్, దేవరీలు, మహాజన్‌లు పాల్గొన్నారు.

భీంపూర్, ఆగస్టు 9: భీంపూర్ మండలంలోని కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, మహాజన్ సోమా, అనిల్, కుడిమెత సంతోష్, అన్నపూర్ణ, పాండురంగ్, సిడాం పురుషోత్తం, దౌలత్, మాణిక్‌రావ్ పాల్గొన్నారు.

తలమడుగు, ఆగస్టు 9: తలమడుగులో తుడుందెబ్బ ఆధ్వర్యంలో కుమ్రం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమ్ర జ్ఞానేశ్వర్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు గొడం భుజంగరావ్, పటేల్ ధర్మ, ప్రభాకర్, మాల సంఘం మండలాధ్యక్షుడు గంగన్న పాల్గొన్నారు.

ఉట్నూర్, ఆగస్టు 9: గిరిజనుల హక్కుల కోసం మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని గిరిజన నాయకుడు నేతావత్ రాందాస్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్‌లో ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవలాల్ చిత్రపటానికి పూలామాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జగన్, భరత్, దేవీదాస్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, ఆగస్టు 9: ఇంద్రవెల్లిలో ప్రధాన్‌గూడ, ఎస్టీగోండ్‌గూడ, మండలంలోని గ్రామాల్లో ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి, కుమ్రం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, మాజీ ఎంపీపీ కనక తుకారాం, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు కోరెంగా సుంకట్ రావ్, కినక జుగాదిరావ్, మాజీ ఎంపీటీసీ, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నార్నూర్, ఆగస్టు 9 :. నార్నూర్, గాదిగూడ, లోకారి(కే), బెతల్‌గూడ, రాంపూర్, ఖైరదట్వా గ్రామాల్లో కుమ్రం భీం విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు మెస్రం రూప్‌దేవ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, మండల కార్యదర్శి ఆనంద్‌రావ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, ఆగస్టు 9 : నిర్మల్‌లోని చైన్‌గేట్ వద్ద మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ కుమ్రం భీం , రాంజీ గోండు విగ్రహాలకు పూలమాల వేసి నివాళుల్పంచారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట గల రాంజీ గోండు విగ్రహానికి ఆదివాసి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య ఆదివాసీ తెగలను ఆహ్వానించకుండానే వ్యక్తిగతంగా లంబాడ సామాజిక వర్గంతో ఆదివాసీలను అవమానించిన నిర్మల్ డీటీడీవో అంబాజీని తొలగించాలని కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు.

సారంగాపూర్, ఆగస్టు 9: సారంగాపూర్, స్వర్ణ గ్రామాల్లో డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అడెల్లి పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి స్వర్ణ ప్రాజెక్టును సందర్శించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్, ఆగస్టు 9 : న్యూలోలం గ్రామంలో న్యాకపోడు సంఘం నాయకులు కుమ్రం భీం విగ్రహం వద్ద ఆదివాసీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆదివాసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూమయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

భైంసాటౌన్, ఆగస్టు 9 : దేగాం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయక్‌పోడ్ సంఘం అధ్యక్షుడు అల్లకొండ మహేశ్, ఉపాధ్యక్షుడు రాజు, నాయకులు పాల్గొన్నారు.

కుభీర్, ఆగస్టు 9: కుభీర్‌లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ రాథోడ్ ఆత్మారాం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. కుమ్రంభీం, సంత్ సేవాలాల్ మహారాజ్‌ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండాను ఎగురవేసి గిరిజన సాంప్రదాయ పాటలను ఆలపించారు. అనంతరం ముగ్గులు, చిత్ర లేఖనం, వ్యాస రచన పోటీలను నిర్వహించారు.కార్యక్రమంలో బలరాం, సతీశ్, శృతి, సిబ్బంది, విద్యార్థినులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

ఖానాపూర్, ఆగస్టు 9: అడవి సారంగాపూర్ జిలేడికుంట గూడెంలో ఆదివాసులు జెండాలకు సంప్రదాయ పద్ధతుల్లో పూజలు చేశారు. కార్యక్రమంలో గుడెం పెద్ద మాడవి అంకుశ్‌రావు, దేవ్‌రావు, రాములు, లక్ష్మణ్, భీంరావ్ పాల్గొన్నారు.

దస్తురాబాద్,ఆగస్టు9 : మండలంలోని అన్ని ఆదివాసీ గూడల్లో ఆదివాసీ పోరాట సమితి (తుడుందెబ్బ) ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలోని క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే సభకు వెళ్లారు. కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు మెస్రం సురేందర్, ప్రధాన కార్యదర్శి తొడసం కిరణ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

పెంబి, ఆగస్టు 9: మండల కేంద్రంలో ఆదివాసీ జెండా ఎగురవేసి గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం మండలాధ్యక్షుడు టేకం భీంరావ్, నాయకులు పాల్గొన్నారు.

నార్నూర్: నినాదాలు చేస్తున్న ఆదివాసీ నాయకులు

బేల: నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

సర్టిఫికేట్ పోయినది

నేను కేశవేణి అనిల్‌కుమార్ తండ్రి రాజన్న, ని॥ కౌఠ (బి), మం॥ బోథ్, జిల్లా: ఆదిలాబాద్ నా యొక్క ఒరిజినల్ S.S.C. మెమో బోథ్ బస్టాండ్ ఆవరణలో తేది: 15.07.2024 పోయినది. ఇట్టి ఒరిజినల్ సర్టిఫికేట్ ఎవరికైన దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు కాని ఈ ఫోన్ నెంబర్‌కి కాని తెలియజేగలరని మనవి.
సెల్ : 73373 74619

సర్టిఫికేట్ పోయినది

నేను కుంబాజి దినేష్ తండ్రి కుంబాజి గోవర్ధన్, నివాసము: కౌఠ (బి), మం॥ బోథ్, జి॥ ఆదిలాబాద్ నా యొక్క ఒరిజినల్ S.S.C. మెమో బోథ్ బస్టాండ్ ఆవరణలో తేది:15.07.2024 పోయినది. ఇట్టి ఒరిజినల్ సర్టిఫికేట్స్ ఎవరికైన అయిన దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు కాని ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరని మనవి.
సెల్: 93862 39889

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

విజయవంతం చేయాలి

ఎదులాపురం, ఆగస్టు 9 : రాష్ట్రంలోని మాదిగ ఉపకులాలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌తో ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ బాబు జగ్జీవన్ రాం భవన్‌లో నిర్వహించనున్న మాదిగ సంఘాల రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ భవనంలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క రాందాస్, జిల్లా కోశాధికారి లింగంపల్లి ప్రసన్న కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ దర్శనాల దయానంద్, ప్రధాన కార్యదర్శి నర్సింహులు, ప్రచార కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యక్షులు గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల కోసం ఉద్యమించాలి

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గోడం గణేశ్

ఎదులాపురం,ఆగస్టు 9 : జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన ఆదివాసులు నేటి అదే జంగల్ జమీన్ కోసం ఉద్యమించాల్సి వస్తుందని తుడుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గోడం గణేశ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోస్ భవనంలో సభను నిర్వహించారు. ముందుగా కుమ్రం భీం కాలనీ నుంచి గుస్సాడీ, ఆదివాసీ సంస్కృతి ప్రకారం డోలు, కిక్కిరి వాయిస్తూ ర్యాలీగా సభాస్థలి వరకు వచ్చారు. అనంతరం సభాస్థలిలో కూడా గుస్సాడీలు నృత్యాలు చేసి సంస్కృతిని చాటారు. ఆదివాసుల కోసం అనేక చట్టాలు ఉన్న పాలకులు వాటిని కాలరస్తూ అడవుల నుంచి గిరిజనులను దూరం చేసే యత్నం చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగలో పొందుపరిచిన విధంగా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న వారికి పట్టాలు ఇవ్వాలి. జీవో నంబర్ మూడును అమలు చేయాలని, విద్యార్థులకు ఉన్నత చదువులకు అవకాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏటీడీవో నిహారిక, తుడుం దెబ్బ నాయకులు మనోజ్, రేణుకబాయి, అశోక్, వరుణ్ పాల్గొన్నారు.

భక్తిభావాలను అలవర్చుకోవాలి

పూజలు చేస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ దంపతులు

నార్నూర్, ఆగస్టు 9 : భక్తిభావాలను అలవర్చుకోవాలని జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. చోర్‌గావ్ గ్రామంలో కొలువుదీరిన శ్రీమూర్తి రాములు శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజల చేసి పాము పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలి

దిలావర్‌పూర్, ఆగస్టు 9 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలని బీజేపీ నాయకులు శుక్రవారం దిలావర్‌పూర్‌లో తహసీల్దార్ స్వాతికి వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, బీజేపీ మండలాధ్యక్షుడు శైలేశ్వర్ ఉన్నారు.

నాగేశ్వరాలయంలో ఎమ్మెల్యే పూజలు

గుడిహత్నూర్, ఆగస్టు 9 : గుడిహత్నూర్ మండలం మచ్చాపూర్ గ్రామంలోని నాగేశ్వరాలయంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పవార్ రవి నాయక్, రాథోడ్ ప్రతాప్, తిరుమల్ గౌడ్, జాదవ్ భీంరావ్, గుణవంత్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ, ఆగస్టు 9 : నాగుల పంచమి సందర్భంగా బోథ్ ఎక్స్‌రోడ్డు సమీపంలో గల పుట్టవద్ద ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌తో పాటు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

కంకాళి మాత ఆలయం ప్రారంభం

నేరడిగొండ, ఆగస్టు 9: బోరిగాం గ్రామంలో నిర్మించిన కంకాళి మాత ఆలయాన్ని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని వేడుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పండరి, యువ నాయకులు రాథోడ్ నరేందర్, పవన్, ప్రతాప్‌సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వివరాలు నమోదు

బోథ్, ఆగస్టు 9: మండలంలో ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమ వివరాలను టీపీటీ(పవర్ పాయింట్ ప్రజంటేషన్) ద్వారా కలెక్టర్‌కు నివేదించేందుకు గాను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యక్రమ వివరాలు నమోదు చేశారు. ఎంపీడీవో జీవన్ రెడ్డి దగ్గరుండి 33 గ్రామ పంచాయతీలకు సంబంధించిన కార్యక్రమాల వివరాలు ఫొటోగ్రాఫీని నమోదు చేయించి కలెక్టర్‌కు నివేదించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీగా అట్నంగూడ

తాంసి, ఆగస్టు 9: అట్నంగూడను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ నాయకులు, అధికారులతో కలిసి శుక్రవారం సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకట రమణ, పంచాయతీ కార్యదర్శి కార్తీక్, మాజీ ఉప సర్పంచ్ పండరి, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలి

ఎదులాపురం, ఆగస్టు 9 : పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని వల్లకటి రాజ్ కుమార్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్‌లోని పద్మశాలీ సంఘ భవనంలో కులస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల బరిలో ఉన్న రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 18న రాష్ట్ర సంఘం ఎన్నికలు ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతాయన్నారు. మండలాలు, జిల్లాల వారీగా బూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ బ్యాలెట్లోని 2వ నంబర్ మగ్గం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఆదిలాబాద్‌లో రెండు బూతులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ముందుగా జిల్లాకు వచ్చిన ఆయనకు జిల్లా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బసాదత్తు, లింగన్న, భీమన్న, నరేందర్, సదాశివ్, అడెట్లు, రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం

ఎదులాపురం, ఆగస్టు 9: సాధారణ బదిలీలో భాగంగా జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఈడీ బాధ్యతలు స్వీకరించిన ఎం మనోహర్ రావ్‌ను, ఆదిలాబాద్ మార్వాడీ పంచాయతీ భవన్ ధర్మశాల నుంచి అడెల్లి పోచమ్మ ఆలయానికి బదిలీపై వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ రాజేశ్‌ను శుక్రవారం టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షుడు సంద అశోక్, కార్యదర్శి ఎడ్ల నవీన్ కుమార్, గంగాధర్, అరుణ్, సాయి, చంద్రశేఖర్, విక్రాంత్, నరేశ్, నయీం పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్టీయూతోనే సాధ్యం

తలమడుగు, ఆగస్టు 9: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం తెలంగాణ పీఆర్టీయూతోనే సాధ్యమని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆడె నూర్‌సింగ్, నవీన్ యాదవ్ అన్న